Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 296
పేజీలు : 3
శుక్రవారం 19.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- భారీగా వచ్చిన అభిమానులు



**టీ మీడియా,మే28, హైదరాబాద్ :** అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్? మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు., వర్గానికో పరిమితం చేయడం సరికాదు : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు.తెలుగువాడి గుండెల్లో నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్? : జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

# ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు



- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు.సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలన్నారు.లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలని సీఎం సూచించారు ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డ్ తో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా

- తదుపరి సీఎంగా డీకే శివకుమార్?



**టీ మీడియా, మే 28 , ఢిల్లీ బ్యూరో :**
కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. ఉపముఖ్యమంత్రి డి కె శివకుమార్‌తో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ బెంగళూరులో లేనందున గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభు శంకర్ రాజీనామా పత్రాన్ని స్వీకరించారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం తన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని ఇందౌర్‌కు గవర్నర్ వెళ్లారు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత సిద్ధరామయ్య రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారు. తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సిద్ధరామయ్య కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు తాను రాజీనామా చేసినట్లు ప్రకటించారు. గవర్నర్ బెంగళూరు తిరిగి వచ్చిన తర్వాత రాజీనామాపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు.

### నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చాను

రాజీనామా సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిద్ధరామయ్య భావోద్వేగానికి గురయ్యారు. తాను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చానని సిద్ధరామయ్య చెప్పారు. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదన్నారు. తన కుటుంబంలో ఎవరూ రాజకీయాల్లో లేరని ఆయన వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వాన్ని నమ్ముతానని తెలిపారు. సమాజంలో అసమానతలు తొలగాలని కోరుకుంటానని వెల్లడించారు. అందరికీ సమాన అవకాశాలు దక్కాలన్నారు. తాను రాజ్యాంగాన్ని గౌరవిస్తానని చెప్పారు.

## చంద్రబాబు నాయకత్వంలో ఎన్టీఆర్ కలలు సాకారం

- ప్రధాని మోదీ



**టీ మీడియా, మే 28 , అమరావతి బ్యూరో:**
ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. పేద, అణగారిన వర్గాలకు గౌరవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల హృదయాల్లో శాశ్వత స్ఫూర్తిగా నిలిచిందన్నారు. చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన సేవలు తరతరాలకు గుర్తుంటాయన్నారు. ఎన్టీఆర్ జీవితం, ఆశయాలు అసంఖ్యాకమైన వ్యక్తులకు అపారమైన స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని కొనిడాయారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ప్రజల కోసం ఆయన కలలను సాకారం చేయడానికి కట్టుబడి ఉందని 'ఎక్స్' వేదికగా తెలిపారు.

### యుగ పురుషుడికి చంద్రబాబు శ్రద్ధాంజలి

ఎన్టీఆర్? 103వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు, మహాపురుషులౌతారు అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్ అని చంద్రబాబు కొనియాడారు. 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడన్నారు. సినీ వినీలాకాశంలో రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసిన ఆయన రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారని తెలిపారు. తెలుగు ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్త ఎన్టీఆర్ అన్నారు. ఆ యుగ పురుషుడికి చంద్రబాబు శ్రద్ధాంజలి ఘటించారు.

### తాతా మీరే తెలుగు ప్రజల కీర్తి - లోకేశ్


తెలుగుజాతి ఆత్మగౌరవంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారని మంత్రి లోకేశ్ అన్నారు. అణగారిన వర్గాలకు అండగా పసుపు జెండాని నిలబెట్టారని తెలిపారు. మహిళా సాధికారతకు బాటలు వేశారన్నారు. ప్రజల కోసం ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీని అంకితం చేశారని లోకేశ్ గుర్తుచేశారు. సంక్షేమానికి చిరునామా ఎన్టీఆర్ అన్నారు. అన్నా అంటే నేనున్నానంటూ ఆదుకున్నారని గుర్తుచేశారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మరణంలేని మహా మనిషి ఎన్టీఆర్ కు లోకేశ్ జోహార్లు తెలిపారు. తాతా మీరే తెలుగు ప్రజల కీర్తి మీరే తమకు నిత్యనూతన స్ఫూర్తి అంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

### ఎన్టీఆర్ ది మరణం లేని జననం - పురందేశ్వరి

మరణం లేని జననం ఎన్టీఆర్?దని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో ఆమె నివాళులర్పించారు. రాజకీయాలు అధికారం చెలాయించడానికి కాదు ప్రజాసేవకు ఎలా వినియోగించుకోవొచ్చో ఎన్టీఆర్ రుజువు చేశారని పురందేశ్వరి గుర్తుచేశారు.

### ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళులు

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళులు అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రముఖుల రాక నేపథ్యంలో ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఎన్టీఆర్ జయంతి

- ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్, పురందేశ్వరి నివాళులు

**టీ మీడియా, మే 28 , అమరావతి బ్యూరో:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ నివాళులు అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రముఖుల రాక నేపథ్యంలో ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### పురందేశ్వరి భావోద్వేగం

మరణం లేని జననం ఎన్టీఆర్‌దని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో ఆమె నివాళులర్పించారు. రాజకీయాలు అధికారం చెలాయించడానికి కాదు ప్రజాసేవకు ఎలా వినియోగించుకోవొచ్చో నందమూరి తారక రామారావు రుజువు చేశారని పురందేశ్వరి గుర్తు చేశారు. ఈ క్రమంలో పురందేశ్వరి భావోద్వేగానికి గురయ్యారు.

### ఆయనో ప్రభంజనం

ఎన్టీఆర్‌ఈ మూడు అక్షరాల పేరు ఒక ప్రభంజనం, ఒక సంచలనం. తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆ మహానటుడు ప్రజల గుండల్లో సజీవంగానే ఉంటాడంటూ పలువురు ఆయనను స్మరించుకుంటున్నారు.

## సిద్ధరామయ్య ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ మీట్

- కాళ్లు మొక్కిన డీకే శివకుమార్
- సీఎం రాజీనామా చేస్తారని హోంమంత్రి ప్రకటన



**టీ మీడియా, మే 28 , ఢిల్లీ బ్యూరో :**
కర్ణాటకలో నాయకత్వ మార్పు ఉంటుందని తెలుస్తోంది. అధిష్ఠానం సూచన మేరకు సిద్ధరామయ్య సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మంత్రులు, ఎమ్మెల్యేలకు తన నివాసంలో సిద్ధరామయ్య అల్పాహార విందు ఇచ్చారు. ఇందులో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్, సిద్ధరామయ్యను ఆలింగనం చేసుకున్నారు. సిద్ధరామయ్య కాళ్లకు నమస్కరించిన డీకే శివకుమార్ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.

### సీఎం ఎవరు అవుతారో!

అదే సమయంలో సిద్ధరామయ్య రాజీనామాపై కర్ణాటక హోంమంత్రి పరమేశ్వర కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేస్తారని తెలిపారు. రాజీనామాకు ముందు మంత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపేందుకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కు ఆహ్వానించారని వెల్లడించారు. తదుపరి సీఎం ఎవరు అవుతారో వేచిచూద్దామని మంత్రి పరమేశ్వర అన్నారు. ఏ నిర్ణయమైనా పార్టీ అధిష్ఠానం తీసుకుంటుందని తెలిపిన ఆయన, సిద్ధరామయ్య రాజ్యసభకు వెళ్తారనే అంశంపై తనకు సమాచారం లేదని చెప్పారు.

### గవర్నర్ అందుబాటులో లేకున్నా!

అయితే రాజీనామా సమర్పించేందుకు సిద్ధరామయ్య గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు వార్తలు వచ్చాయి. కానీ గవర్నర్ తన స్వస్థలం ముంబయికి వెళ్లినట్లు సమాచారం. దీంతో నాయకత్వ మార్పు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు నెలకొన్నాయి. గవర్నర్ అందుబాటులో లేకున్నా సిద్ధరామయ్య రాజీనామా ప్రక్రియ కొనసాగుతుందని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. రాజీనామాను గవర్నర్ కార్యాలయంలో సమర్పిస్తారని వెల్లడించాయి.

### లోక్‌భవన్ కార్యదర్శికి అందజేయవచ్చా?

కానీ అంతలోనే లోక్‌భవన్ అధికారులు కీలక ప్రకటన చేశారు. సీఎం సిద్ధరామయ్య ఇప్పటివరకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరలేదని వారు స్పష్టం చేశారు. ప్రస్తుతం గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ మధ్యప్రదేశ్‌లోని తన స్వస్థలమైన ఇందౌర్‌లో ఉన్నట్లు లోక్‌భవన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఒకవేళ ముఖ్యమంత్రి తన రాజీనామా పత్రాన్ని లోక్‌భవన్ కార్యదర్శికి అందజేయవచ్చా అని ప్రశ్నించగా, ఇవ్వొచ్చని బదులిచ్చారు. సీఎం స్వయంగా వచ్చి రాజీనామా సమర్పించాలని గవర్నర్ కోరే అవకాశం కూడా ఉందని ఆయన వివరించారు.

### రాజ్యసభ సీటు నాకొద్దు!

కాగా, సీఎం పదవి నుంచి వైదొలుగనున్న నేపథ్యంలో సిద్ధరామయ్యకు కాంగ్రెస్ రాజ్యసభ సీటు ఆఫర్ చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే, ఎంపీగా బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధరామయ్య ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లకుండా మరో రెండేళ్లపాటు ఎమ్మెల్యేగానే కొనసాగాలని ఆయన నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

### డీకే ఇంటి వద్ద సంబరాలు

అదే సమయంలో డీకే శివకుమార్ సీఎం అవుతారాన్న ఊహాగానాలు నెలకొనడంతో ఆయన నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. అక్కడికి వచ్చిన వారికి ఆయన అభిమానాలు స్వీట్లు పంచుతున్నారు. సీఎం డీకే శివకుమార్ అని రాసి ఉన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

### కొన్నిరోజులుగా చర్చలు

నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం రెండ్రోజుల క్రితం సిద్ధరామయ్య, డీకేలతో చర్చలు జరిపింది. ఒప్పందం ప్రకారం సీఎం పదవిని డీకేకు అప్పగించాలని కాంగ్రెస్ అగ్రనేతలు సిద్ధరామయ్యకు సూచించారు. సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే అవకాశం ఉంది. ప్రస్తుత మంత్రివర్గాన్ని రద్దు చేసి కొత్త మంత్రివర్గం ఏర్పాటు చేస్తామని డీకే వర్గం అంటోంది. శనివారం సీఎంగా డీకే శివకుమార్? ప్రమాణస్వీకారం ఉండొచ్చని సమాచారం. అయితే ఆయన 2023 మే 20న కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు సిద్ధరామయ్య. మొత్తం 224 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో 135 సీట్లను గెలుచుకుంది.

## భారీగా తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం

### ఇన్‌కమ్‌లో టీ డీ పీ టాప్, టీఎంసీ సెకండ్




**టీ మీడియా, మే 28 , ఢిల్లీ బ్యూరో :**
2024-25 ఆర్థిక సంవత్సరంలో 36 ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 51.57 శాతం తగ్గింది. అంతేకాకుండా ఇందులోని 21 పార్టీలు తాము ప్రకటించిన ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ మే 27న నివేదికను విడుదల చేసింది. ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 67 గుర్తింపు పొందిన ప్రాంతీయ పార్టీల్లోని 36 పార్టీల వార్షిక ఆడిట్ ఖాతాలను ఏడీఆర్ విశ్లేషించింది. 2025 అక్టోబర్ 31 గడువు తేదీ ముగిసిన తర్వాత 207 రోజులు గడిచినా కూడా, మిగిలిన 31 పార్టీలు తమ ఆడిట్ నివేదికలను ఈసీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచలేదని ఈ నివేదిక పేర్కొంది.

# చేతులు తడిపితే చాలు


### నేరుగా ఏజెంట్ల చేతికే లైసెన్స్‌లు

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
ఆర్టీఏ అవినీతి పర్వం మరోసారి బహిర్గతమైంది. ప్రజలకు సేవచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు అక్రమబాట పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కొండాపూర్, మేడ్చల్, నాగోల్ ఆర్‌టీఏ కార్యాలయాల్లో ఏసీబీ బృందాలు బుధవారం తనిఖీలు నిర్వహించాయి. దీంతో విస్మయకర విషయాలు బయటికొచ్చాయి.

మిగతా 3లో..

# ఐటీ సాక్షిగా.. వ్యర్థాల గుట్టలు

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
ఐటీ భవనాలు.. కార్పొరేట్ దిగ్గజాల ఆఫీసులు.. లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు నిత్యం లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కోలాహలం. కానీ, అదే హైటెక్ సిటీ సాక్షిగా గుట్టను తలపించేలా.. నిర్మాణ వ్యర్థాల డంపింగ్ సీఎంసీకు పెద్ద సవాల్‌గా మారింది. సుమారు 13 ఎకరాల ప్రభుత్వ స్థలంలో.. ఐదారు అంతస్తుల భవనమంత ఎత్తున పేరుకుపోయి పోగైన దాదాపు 15 లక్షల మెట్రిక్ టన్నుల నిర్మాణ వ్యర్థాలు ఉకిరిబికిరి చేస్తున్నది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ పరిసర ప్రాంతాల్లో జరిగిన భారీ నిర్మాణ పనుల నుంచి వెలువడిన వ్యర్థాలను ఇకడే అక్రమంగా పారబోయడంతో ఇప్పుడది పెద్ద గుట్టలా తయారైంది. కాగా, బీఆర్ఎస్ ప్రభుత్వం కన్‌స్ట్రక్షన్స్ అండ్ డిమాలిషన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి.. నిర్మాణ వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి.. అద్భుత ఫలితాలను రాబట్టింది. ఈ ప్లాంట్ల ద్వారా సిమెంట్ ఇటుకలు, టైల్స్ ఇసుక, కంకర ఇతరాత్ర పరికరాలు తయారు చేయడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిర్మాణ వ్యర్థాల సమస్యను పరిష్కరించడంలోతలలుపట్టుకుంటున్నది. పెద్ద మొత్తంలో ఖర్చుతో కూడుకున్న ఈ డెబ్రిస్ కుప్పలను ఎలా తొలగిస్తారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకమైంది.ఐటీ హబ్‌లో వెలిసిన ఈ వ్యర్థాల కొండలపై స్థానికుల నుంచి నిరసనలు వ్యక్తమవడంతో ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజనతో పాటు జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కొండంత చెత్తను క్లియర్ చేయడం అధికారుల ఊహకు అందలేదు.. ఈ సమస్య పరిషారానికి అధికారులు రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నారు. మొత్తం వ్యర్థాలను దుండిగల్ సమీపంలోని సీ అండ్ డీ ప్లాంట్‌కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజ్ చేయాలంటే రూ.90 నుంచి రూ.95 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అధికారులు అంచనా వేశారు. దాదాపు రెండేళ్ల సమయం పడుతుందని చెబుతున్నారు. నిత్యం వందలాది భారీ లారీలు ఐటీ కారిడార్ గుండా ప్రయాణిస్తే ట్రాఫిక్ మరింత స్తంభించే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. మరోవైపు, ఇకడే ప్రత్యేక డిస్పోజల్ ప్లాంట్ ఏర్పాటు చేసి వ్యర్థాలను ప్రాసెస్ చేయాలన్న ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. వ్యర్థాలు ఉన్న చోటే తాతాలికంగా ఒక డిస్పోజల్ ప్లాంట్ ఏర్పాటు చేసి రీసైక్లింగ్ (క్రషింగ్) చేయడం చేస్తే వాహనాల పొగతో ఉకిరిబికిరి అవుతున్న ఈ ఐటీ హబ్ లో క్రషింగ్ ప్లాంట్ పెడితే, గాలిలో ధూళి కణాలు (పీఎం 2.5, పీఎం 10) పెరిగి వాయు కాలుష్యం తీవ్ర రూపం దాల్చుతుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో పాటు గాలి దుమారాలు, వర్షాల సమయంలో చెత్త, ధూళి చుట్టుపకల కాలనీలు, రోడ్లపైకి ఎగిరిపడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. మొదటి నుంచే అక్రమ డంపింగ్ అరికట్టడంలో అధికారులు విఫలమయ్యారని వారు విమర్శలు లేకపోలేదు .



**తోడైన కోర్టు వివాదం..**
కాగా ఈ 13 ఎకరాల భూమి యాజమాన్యంపై ప్రభుత్వం, ప్రైవేట్ వ్యక్తుల మధ్య కోర్టులో వివాదం కొనసాగుతుండటం కూడా సమస్య పరిషారాన్ని క్లిష్టతరం చేస్తున్నది. భూమి ఎవరిదో తేలకపోవడం, న్యాయపరమైన చికులు ఉండటంతో తక్షణమే అకడ శాశ్వత చర్యలు చేపట్టేందుకు మున్సిపల్ యంత్రాంగం ముందడుగు వేయడం లేదు.

## తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ అలర్ట్..

- **వర్షాలపై కీలక అప్డేట్..**

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణకు వాతావరణశాఖ వర్షసూచన జారీ చేసింది. రాగల మూడు రోజుల వరకు వర్షాలు పడతాయని తెలిపింది. రాబోయే 2-3 రోజులలో నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన భాగాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. అలాగే ద్రోణి ఒకటి వాయువ్య ఉత్తర ప్రదేశ్ ప్రాంతంలో ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనము నుండి ఉత్తర జార్ఖండ్ ప్రాంతంలో ఉన్న ఉపరితల చక్రవాత ఆవర్తనం మీదుగా ఉత్తరాంధ్ర కోస్తా తీరం వరకు సగటు సముద్రమట్టం నుండి 1.5 కి మీ ఎత్తులో ఏర్పడింది. నిన్న ఉత్తర బీహార్ పరిసర ప్రాంతాల నుండి దక్షిణ తెలంగాణ వరకు కొనసాగిన ఉత్తర దక్షిణ ద్రోణి ఈరోజు బలహీనపడింది. వీటి ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తాయిన హైదరాబాద్ వాతావరణశాఖ స్పష్టం చేసింది.



**వాతావరణశాఖ ప్రకటన..**
ఈరోజు రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ స్పష్టం చేసింది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులలో గరిష్ట ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని ఉత్తర, తూర్పు జిల్లాలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడతాయని, 40 నుండి 50 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తన ప్రకటనలో తెలిపింది

# కాంగ్రెస్ అధ్యక్షులకు సన్మానం

**టీ మీడియా, మే 28 ,పెబ్బేరు :**
పెబ్బేరు మండల పట్టణ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రామ్ రెడ్డి, దయాకర్ రెడ్డి ఎన్నికైన నాయకులను గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఇటీవల పార్టీ అధిష్టానం ప్రకటించిన నూతన కమిటీల్లో భాగంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రామ్ రెడ్డి అలాగే పట్టణ అధ్యక్షుడిగా కొంతం దయాకర్ రెడ్డిని కార్యకర్తలు శ్రేణులు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించే వారికే పదవులు దక్కుతాయని నూతన అధ్యక్షులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో నూతన కమిటీలు కీలకంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన అధిష్టానానికి తమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు నూతన మండల, పట్టణ అధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



అందరినీ కలుపుకొని మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మరింత ఎత్తులో ఎగరేస్తామని ప్రజా పక్షంగా నిలిచి పోరాడుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి కౌన్సిలర్ శివ సాయి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటే సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మాజీ యువజన సంఘం నాయకుడు రంజిత్ కుమార్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్.భాను ప్రకాష్ రెడ్డి రణధీర్ రెడ్డి డైరెక్టర్ రాముడు, ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాన్ని ఎవరెస్ట్‌పైనే వదిలేస్తాం'..

- **పర్వతారోహకుడి కుటుంబ నిర్ణయం**

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణకు చెందిన 53 ఏళ్ల అరుణ్‌కుమార్ తివారి ఐటీ రంగంలో పనిచేస్తూ పర్వతారోహణపై ప్రత్యేక ఆసక్తి పెంచుకున్నారు. గత వారం మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన అనంతరం తిరుగు ప్రయాణంలో హిల్లరీ స్టెప్ సమీపంలో అస్వస్థతకు గురై మరణించినట్లు నేపాల్‌కు చెందిన యాత్ర నిర్వాహక సంస్థ 'పయనీర్ అడ్వెంచర్స్' వెల్లడించింది. ఆయనకు నలుగురు షెర్పాలు సహాయం చేసినప్పటికీ ఈ విషాదం చోటుచేసుకుంది. అయితే ఆయన మృత దేహాన్ని పర్వతంపైనే వదిలివేయాలని ఆయన కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.ఎవరెస్ట్ పర్వతాన్ని మేము పరమశివుడి నిలయంగా భావిస్తున్నాం. అక్కడే ఆయనకు అంతిమ విశ్రాంతి లభించడం మంచిదని కుటుంబం భావించింది. మృతదేహాన్ని అక్కడి నుంచి తీసుకురావడం అత్యంత క్లిష్టమైన పని. అప్పటికి బాడీ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. పైగా ఖర్చుతో కూడుకున్న పని అని తివారి బావమరిది సుధీర్ ఉపాధ్యాయ తెలిపారు. కుటుంబ సభ్యుల ప్రకారం ఈ నిర్ణయం కేవలం ఆర్థిక కారణాలతో తీసుకున్నది కాదని, హిమాలయాల పట్ల అపారమైన అనుబంధం కలిగిన తివారి కూడా ఇదే కోరుకునేవారని తెలిపారు. అరుణ్‌కుమార్ తివారి అనుభవజ్ఞుడైన పర్వతారోహకుడు. మౌంట్ ఎల్బ్రస్, డెనాలి, అకాంకాగువా వంటి పర్వతాలను విజయవంతంగా అధిరోహించారు. 2025లో కూడా ఎవరెస్ట్ ఎక్కే ప్రయత్నం చేసినప్పటికీ ఆరోగ్య సమస్యల కారణంగా 7,200 మీటర్ల ఎత్తు వరకు వెళ్లి వెనుదిరిగారు. ఈసారి మాత్రం తన కలను నిజం చేసుకోవాలని సంకల్పంతో మళ్లీ ఎవరెస్ట్ ఎక్కేందుకు వెళ్లి, అనారోగ్యంతో అక్కడే మృతి చెందారు. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఇదే ఎవరెస్ట్ యాత్రలో అమెరికాలో నివసిస్తున్న సందీప్ ఆరే అనే మరో పర్వతారోహకుడు కూడా మరణించాడు. అతను మంచు చూపు సమస్య (స్నో బ్లైండ్నెస్), తీవ్రమైన అలసట కారణంగా క్యాంప్-3 సమీపంలో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. అయితే అతని మృతదేహాన్ని షెర్పాలు క్యాంప్-2 వరకు తీసుకురావడంతో హెలికాప్టర్ ద్వారా తరలించే అవకాశం లభించింది.



**ఎవరెస్ట్‌లో మృతదేహాల తరలింపు ఎందుకు ప్రమాదకరం?**
మౌంట్ ఎవరెస్ట్‌లో 8,000 మీటర్లకు పైబడిన ప్రాంతాన్ని "డెత్ జోన్"గా పిలుస్తారు. అక్కడ ఆక్సిజన్ స్థాయిలు అత్యంత తక్కువగా ఉండటంతో మనుషులు ఎక్కువసేపు బతకడం కష్టమవుతుంది. ముఖ్యంగా హిల్లరీ స్టెప్ వంటి ప్రాంతాల్లో మంచు తుఫాన్లు, హిమపాతాలు, తీవ్రమైన చలి కారణంగా ప్రమాదాలు ఎప్పుడూ పొంచి ఉంటాయి. మృతదేహాన్ని తరలించేందుకు సాధారణంగా 8 నుంచి 12 మంది అనుభవజ్ఞులైన షెర్పాలు, అదనపు ఆక్సిజన్ సిలిండర్లు, ప్రత్యేక పరికరాలు అవసరం అవుతాయి. ఈ ప్రక్రియకు అనేక రోజులు పట్టడంతో పాటు దాదాపు రూ.71 లక్షల వరకు ఖర్చవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కారణాల వల్లే ఎవరెస్ట్‌పై మరణించిన పలువురు పర్వతారోహకుల మృతదేహాలను అక్కడే వదిలేయడం సాధారణంగా జరుగుతుందని పర్వతారోహణ వర్గాలు చెబుతున్నాయి.




## పేషెంట్ ప్రాణాలు తీసేశారు..

- **కూకట్‌పల్లిలో ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం**

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ కూకట్‌పల్లిలోని అనన్య ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యానికి ఓ రోగి బలయ్యాడు. గాల్‌బ్లాడర్ ఆపరేషన్ చేయించుకోవడానికి నడుచుకుంటూ వచ్చిన ఓ వ్యక్తి.. శస్త్రచికిత్స జరిగిన రెండు రోజుల్లోనే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో బాధిత కుటుంబసభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు.కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. ఉమ్మల మల్లయ్యకు ఈ నెల 26వ తేదీన గాల్‌బ్లాడర్ ఆపరేషన్ నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం అతను తీవ్ర కడుపునొప్పితో బాధపడ్డాడు. దీనిపై ఆస్పత్రి వైద్యులకు తెలిపినా.. పట్టించుకోలేదు. ఆపరేషన్ తర్వాత ఇలాగే ఉంటుంది.. చేసేదేమీ లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. రెండోరోజు మరింత తీవ్ర నొప్పితో మల్లయ్య బాధపడ్డాడు. అప్పుడు కూడా డాక్టర్లు పట్టించుకోలేదు.. పదే పదే నొప్పి అని వస్తున్నారంటూ విసుక్కున్నారని కుటుంబసభ్యులు వాపోయారు. ఈ క్రమంలో అదే నొప్పితో ఇవాళ ఉదయం 4 గంటల ప్రాంతంలో మల్లయ్య ప్రాణాలు విడిచాడు.దీనిపై ఆస్పత్రి వైద్యులను ప్రశ్నిస్తే మల్లయ్య గుండెపోటుతో మరణించాడని.. తమకేమీ సంబంధం లేదంటూ ఆస్పత్రి యాజమాన్యం చేతులు దులిపేసుకుందని కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ మేరకు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లోనూ బాధితులు ఫిర్యాదు చేశారు.

## ఎల్బీనగర్‌లో ఆగివున్న లారీని ఢీకొట్టిన కారు..

- **ఇద్దరికి తీవ్రగాయాలు**

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో:**
హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎల్బీనగర్‌లో రోడ్డుపక్కన ఆగివున్న లారీని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేట జిల్లాకు చెందిన ధరావవత్ అశోక్ కారు నడుపుతుండగా అతనితో పాటుకారులో సరూర్‌నగర్‌కు చెందిన బొర్రా మధు ఉన్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిత్ర లేఅవుట్ సమీపంలో రోడ్డుపక్కన నిలిపివున్న లారీనీ గమనించని అశోక్ నేరుగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసమైంది. అశోక్, మధు ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. క్షతగాత్రులను కామినేని ఆస్పత్రికి తరలించారు.



## మహేశ్‌పై కేసు ఉపసంహరించుకోవాలి

- **బ్రాహ్మణ సంఘాల డిమాండ్**

**టీ మీడియా, మే 28 , వేములవాడ:**
శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగిపై విధులకు ఆటంకం కల్పించారని వేములవాడ బ్రాహ్మణ సంఘం నాయకులు, ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ విలేకరి బుడంగారి మహేశ్‌పై తప్పుడు కేసు పెట్టడాన్ని బ్రాహ్మణ సేవా సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం, బ్రాహ్మణ సేవా సంఘం, దేవస్థానం అనువంశిక అర్చక ట్రస్ట్ ఒక ప్రకటన విడుదల చేసింది.దేవాలయ ఉన్నతాధికారులు తమ కింది స్థాయి ఉద్యోగులతో, దేవస్థానం ఉద్యోగ సంఘం నాయకులతో కావాలని ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెట్టించడం భావ్యం కాదని పేర్కొంది. సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును, లోకం మొత్తం సుభిక్షంగా ఉండాలని అనునిత్యం భావించే, తమ వర్గానికి చెందిన వ్యక్తి గౌరవ ప్రతిష్టలకు భంగం కలిగించేలా ఉందని తెలిపింది. గతంలో సైతం ఆలయ ఉన్నతాధికారులు దేవస్థానంలో పనిచేసే అర్చకులను, వేద పండితులను కూడా ప్రతిరోజు ఇబ్బందులకు గురి చేయడం, తనకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై కక్షకట్టడం, భీమన్న దర్శనానికి వచ్చే అనువంశిక అర్చక కుటుంబాలను సైతం దర్శనం చేసుకుని ఇవ్వకుండా, సూటిపోటి మాటలతో వేధించడం ఆమెకు నిరంతర ప్రక్రియగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది.ఇప్పటికైనా దేవాలయ ఉన్నతాధికారులు తన పద్ధతిని మార్చుకొని, మహేశ్‌పై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. లేనిపక్షంలో తమ సంఘం ప్రత్యక్ష కార్యాచరణకు పాల్పడుతుందని హెచ్చరించింది.



# ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్

- **మారనున్న ఏజెన్సీ ప్రాంతాల ముఖచిత్రం**

**టీ మీడియా, మే 28 , అమరావతి బ్యూరో :**
సరకు రవాణా వేగంగా సాగేలా పశ్చిమ బెంగాల్‌లో ఖరగ్‌పూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వరకు నిర్మించతలపెట్టిన హైస్పీడ్ రోడ్ కారిడార్ మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల మీదుగా వెళ్లనుంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) మొత్తం మూడు ఆప్షన్లను సూచించింది. అందులో ఏజెన్సీ ప్రాంతాన్ని ఎక్కువగా కవర్‌చేసేలా ఉన్న ఎలైన్‌మెంట్‌కు కూటమి ప్రభుత్వం ప్రాథమికంగా అంగీకారం తెలిపింది. ఈ 4 వరుసల కారిడార్‌కు ఆనుకొని అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎన్‌హెచ్-516కి సమాంతరంగా..

మోర్త్ సూచించిన ఆప్షన్ 1
కోల్‌కతా-చెన్నై మధ్య ప్రస్తుతమున్న ఎన్‌హెచ్-16లో ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్‌రోడ్ వరకు హైవేను హైస్పీడ్ కారిడార్‌గా మార్చేలా సూచించారు.
ఆప్షన్ 2: ఇందులో పశ్చిమబెంగాల్, ఒడిశాలలోని బహరగోరా, ఝార్ఖండ్, భంజనగర్, కామాఖ్యనగర్, పద్మాపూర్ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించి పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాడేరు, చింతపల్లి, గోకవరం, మక్కువ, అరకు, కన్నాపురం, కామవరపుకోట, ద్వారకా తిరుమల, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, నూజివీడు మీదుగా ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌లో కలుస్తుంది. ఆప్షన్ 3: ఖరగ్‌పూర్ నుంచి పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా మీదుగా వచ్చి ఏపీ సరిహద్దులో కుంట మీదుగా చింతూరు, చింతలపూడి, కుకునూరు, విస్సన్నపేట మీదుగా మైలవరం సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌ను కలిసేలా ప్రతిపాదించారు.ఇందులో రెండో ఆప్షన్ ఎలైన్‌మెంట్‌కు రాష్ట్రప్రభుత్వం సమ్మతి తెలిపింది. ఇది విజయనగరం-రాజమహేంద్రవరం మధ్య ఏజెన్సీ ప్రాంతాల మీదుగా విస్తరణ పనులు జరుగుతున్న 'ఎన్‌హెచ్-516ఇ'కి అనేక చోట్ల సమాంతరంగా వెళ్తుంది.



ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా
రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపిన మార్గం మొత్తం 1,107 కి.మీ. (పశ్చిమబెంగాల్‌లో 65 కి.మీ., ఝార్ఖండ్- 63, ఒడిశా-522, ఏపీలో 457 కి.మీ.). ఇందులో 1,057 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్?లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 202 కి.మీ., పార్వతీపురం మన్యం జిల్లాలో 116 కి.మీ., ఏలూరు జిల్లాలో 111 కి.మీ., తూర్పుగోదావరి జిల్లాలో 28, మేరకు ఉంటుంది. ఈ కారిడార్ ప్రస్తుతమున్న కోల్‌కతా-చెన్నై హైవేకు గరిష్ఠంగా 120 కి.మీ., కనిష్ఠంగా 20 కి.మీ., దూరం నుంచి వెళ్లనుంది.అలాగే గంటకు 100 నుంచి 120 కి.మీ. వేగంతో వాహనాలు వెళ్లేలా దీన్ని నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా ఉంది. ఇందులో సివిల్ పనుల విలువ రూ.66,648 కోట్లు ఉండనుంది. ఈ ప్రాజెక్టు కోసం 2,371 హెక్టార్ల అటవీ భూములు, 10,603 హెక్టార్ల ఇతర భూములు సేకరించాల్సి ఉంటుంది. వీటికి రూ.8,982 కోట్ల వ్యయమవుతుంది. ఈ హైస్పీడ్ కారిడార్ నిర్మాణంలో సగటున కి.మీ.కు రూ.68.32 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

ఇవీ ప్రయోజనాలు
సరకు రవాణాలో వేగం పెరగనుంది.
కోల్‌కతా-చెన్నై హైవే-16కు ప్రత్యామ్నాయ హైవే కావడంతో ఎన్‌హెచ్-16పై ఒత్తిడి తగ్గుతుంది.విశాఖపట్నం-రాయ్‌పూర్ యాక్సెస్ కంట్రోల్ హైవేని సాలూరు సమీపంలో ఈ హైస్పీడ్ కారిడార్ క్రాస్ చేస్తుంది. ఈ హైవేలో వచ్చే వాహనాలు ఈ కారిడార్‌లోకి చేరుకొని అటు ఖరగ్‌పూర్ వైపు, ఇటు అమరావతి వైపు రాకపోకలు సాగించే వీలుంది.అనేక కొత్త ప్రాంతాలు, ఏజెన్సీ మీదుగా కారిడార్ వెళ్లనుండటంతో అక్కడ అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది.అరకు, పాడేరు, లంబసింగి వంటి ప్రాంతాలకు పర్యాటకులు పెరిగేందుకు దోహదపడుతుంది.

# ఎండలు, అకాల వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం

- **అల్లకల్లోలం.. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్ ఇదే**

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ఒకవైపు భగ్గుమంటున్న ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా, మరోవైపు పలు జిల్లాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఉత్తర తమిళనాడు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, దక్షిణ తెలంగాణ వరకు విస్తరించిన ద్రోణి ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపింది. దీని ప్రభావంతో గురువారం బాపట్ల, మార్కాపురం, ప్రకాశం, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, గుంటూరు, పల్నాడు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, కర్నూలు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే ప్రమాదం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఇక రాష్ట్రంలో ఎండల తీవ్రత మరింత పెరుగుతోంది. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులో అత్యధికంగా 41.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఏలూరు జిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరంలో 41.6 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరంలో 41.5 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, పోలవరం, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. మరోవైపు వడదెబ్బ ప్రభావం ఆందోళన కలిగిస్తోంది. బుధవారం వడదెబ్బకు గురై శ్రీకాకుళం జిల్లాలో పలాసపురానికి చెందిన సింహాచలం పాణిగ్రహి (68), రంగనాథపురానికి చెందిన నడిపూడి కృష్ణారావు (36) మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని, తగినంత నీరు తీసుకోవాలని, వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.తెలంగాణలోనూ ద్వంద్వ వాతావరణం పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఓ వైపు ఎండలు.. మరోవైపు అకాల వర్షాలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం రాత్రి హైదరాబాద్ నగరంలో ఉరుములు, మెరుపులతో కూడిని భారీ వర్షం కురవడంతో వాతావరణం కాస్త చల్లబడింది. నగరంతో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవడంతో రైతన్నలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. బుధవారం కూడా వాతావరణం చల్లగా ఉండటంతో నగరవాసులు సేద తీరారు. ఇక ఈ రోజు కూడా ఉష్ణోగ్రతలు కాస్త తక్కువగానే ఉండే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.






## నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

### ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్?!

**టీ మీడియా, మే 28 , ఢిల్లీ బ్యూరో :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 21 నిర్వహించే రీటెస్ట్?లో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. పేపర్ తయారీ నుంచి ఫలితాల వరకు నిశితంగా పరిశీలించనుంది. దిల్లీలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# చేతులు తడిపితే చాలు

## నేరుగా ఏజెంట్ల చేతికే లైసెన్స్‌లు

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**

ఆర్టీఏ అవినీతి పర్వం మరోసారి బహిర్గతమైంది. ప్రజలకు సేవచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు అక్రమబాట పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కొండాపూర్?, మేడ్చల్?, నాగోల్ ఆర్?టీఏ? కార్యాలయాల్లో ఏసీబీ బృందాలు బుధవారం తనిఖీలు నిర్వహించాయి. దీంతో విస్మయకర విషయాలు బయటికొచ్చాయి.



**మేడ్చల్ కార్యాలయంలో**

డ్రైవింగ్? టెస్ట్? ట్రాక్? వద్ద ఓ వ్యక్తి 4 దరఖాస్తులతో ఉండటాన్ని ఏసీబీ అధికారులు గమనించారు. అయితే సంబంధిత పత్రాలు ఉన్నప్పటికీ దరఖాస్తుదారులు మాత్రం లేరు. దీంతో అధికారులకు అనుమానం కలిగింది. అతడి నుంచి సమాచారం తెలుసుకోగా ఆయన ఓ డ్రైవింగ్? స్కూల్? నడుపుతున్నట్లు వెల్లడించారు. డ్రైవింగ్? శిక్షణతో పాటు ఎల్?ఎల్?ఆర్? ఇప్పించేందుకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై అనుమానం కలగడంతో ఆర్టీఏ కార్యాలయంలో దరఖాస్తులను ఏసీబీ అధికారులు పరిశీలించారు. అయితే విచారణ లేకుండా దరఖాస్తులను ప్రాసెస్ చేసేందుకు వీలుగా వాటిపై ఏజెంట్ల పేర్లు / కోడ్?లు రాసి ఉన్నట్లు గుర్తించారు.

**కొండాపూర్? కార్యాలయంలో**

దరఖాస్తుదారులకు సంబంధించిన డ్రైవింగ్? లైసెన్స్? కార్డులు, రిజిస్ట్రేషన్? సర్టిఫికెట్లను ఆర్టీఏ అధికారులు పోస్టు ద్వారా వారికి పంపించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి వారివద్ద ఉన్నా పంపించడం లేదు. ఇంకోవైపు సుమారు 150 ఆర్?సీ, డీఎల్?లను ఏసీబీ అధికారులు ఏజెంట్ల నుంచి స్వాధీనం చేసుకున్నారు. డ్రైవింగ్ పరీక్షలో దరఖాస్తుదారుని డ్రైవింగ్? నైపుణ్యాన్ని సంబంధిత అధికారి పరీక్షించాల్సి ఉంటుంది. అయితే అర్జీదారుల్ని పాస్? చేయించేందుకు ఏజెంట్లు డ్రైవింగ్ ట్రాక్? వద్ద ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు.

**నాగోల్? కార్యాలయంలో ఇలా**

సాధారణంగా డ్రైవింగ్? లైసెన్స్?లు పొందేందుకు ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆపై స్లాట్? బుక్? చేసుకున్న తేదీన డ్రైవింగ్? టెస్టుకు వెళ్లాల్సి ఉంటుంది. దీనికోసం మధ్యవర్తుల అవసరం ఉండదు. కానీ నాగోల్? కార్యాలయంలో మాత్రం డ్రైవింగ్? లైసెన్స్?లు పొందేందుకు దరఖాస్తుదారుల తరఫున వచ్చే ఏజెంట్లు కార్యాలయాల్లో యథేచ్ఛగా తిరుగుతున్నట్లు వెల్లడైంది. దీంతో ఏడుగురు డ్రైవింగ్? స్కూళ్ల యజమానులు 8 మంది ఇన్?స్ట్రక్టర్లను గుర్తించారు. వారి నుంచి రూ.41,130 నగదును స్వాధీనం చేసుకున్నారు. డిస్పాచ్? సెక్షన్? సిబ్బంది దరఖాస్తుదారులకు పంపించాల్సిన డ్రైవింగ్? లైసెన్స్?లను పోస్టు ద్వారా పంపిచాల్సి ఉంటుంది. అయితే వారు వీటిని నేరుగా ఏజెంట్లకు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కేవలం సుధాకర్?రెడ్డి అనే ఏజెంట్? వద్దనే 184 లైసెన్స్?లను గుర్తించారు. ఇలాంటి ఏజెంట్లు ఎందరో ఉన్నారు. ఇంకో వైపు డ్రైవింగ్? పరీక్ష సమయంలో శిక్షకులనూ ట్రాక్? వద్దకు అనుమతిస్తున్నారు. బుధవారం వచ్చిన 185 దరఖాస్తుల్లో ఒక్కదాన్నీ తిరస్కరించలేదు. అన్నింటిపై డ్రైవింగ్ స్కూళ్ల వాహనాల నంబర్లు ఉండటం కోడ్?లాంగ్వేజ్?గా ఉందని అధికారులు తేల్చారు. డ్రైవింగ్? ట్రాక్?పై 11 కార్లను గుర్తించారు.



## బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్ తీర్థం

**టీ మీడియా ,మే 28 ,పెబ్బేరు:**

పెబ్బేరు మండలంలోని యపర్ల గ్రామంలో టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించిన యాపర్ల గ్రామానికి చెందిన మద్దిలేటి మొగులాలి అనే నాయకుల కుటుంబ సభ్యులు దాదాపుగా 30 మంది స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి వనపర్తి డిసిసి చీఫ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు నాయకులు తెలపడంతో పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని అందుకు పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగిందని తెలిపారు వారి వెంట పెబ్బేరు మండల అధ్యక్షులు రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ రాజకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**టీ మీడియా ,మే 28, పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణంలో బక్రీద్ పండుగ ను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు ప్రత్యేక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి వెంకటేష్ సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు భాను ప్రకాష్ రెడ్డి రంగా నరసింహ వెంకట్ రాములు యువ నాయకుడు ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జయంతి

**టీ మీడియా ,మే 28 ,పెబ్బేరు:**



ఎబ్బేరు పట్టణంలోని శుభాష్ చౌక్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 104 వ జయంతి కార్యక్రమాన్ని పెబ్బేరు మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులు కే రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రామన్ గౌడ్ మాట్లాడరు .కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు వాకిటి బాలరాజు రవినాయుడు తిరుమలేష్ పరమేష్ కుమారి శిరీష నాగరాజు బాలరాజు నాగేంద్రం యాదవ్ నేల్లికొండ రామచంద్రయ్య గౌడ్ వెంకటేష్ బలిజ మహేష్ మురళీగౌడ్ వెంకటేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు వినతి

**టీ మీడియా, మే 28 ,పెబ్బేరు :**



ఎబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి కి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డికి విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయన ఎమ్మెల్యే స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి సురేందర్ గౌడ్ గంధం రంజిత్ కుమార్ భాను ప్రకాష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శస్త్ర చికిత్సలు

**టీ మీడియా, మే 28 ,,పెబ్బేరు :**



పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో 10 రోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు చేయడానికి ఏర్పాట్లు చేయించిన గుమ్మడం బూజల సోమమ్మ రంగారెడ్డి మెమోరియల్ ట్రస్టు ఖగెందర్ రెడ్డి హేమాసుందర్ రెడ్డి భువనేశ్వర్ రెడ్డి ప్రముఖ శంకర్ నేత్రాలయం చెన్నయ్ వారి ఆధ్వర్యంలో తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా సర్వేంద్రియనాం నయనం ప్రధానం అని పెద ప్రజలకు కంటి వెలుగుకోసం తమ వంతు సహాయంగా స్వంత ఊరు గ్రామప్రజలకు జిల్లా ప్రజలకు ఈ కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరానికి వచ్చే వారికి ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు . శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ,డి సి సి చీఫ్ స్టేట్ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి జిల్లా ఏస్ పి సునీతా రెడ్డి ,రావుల గిరిధర్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ లు , ఏస్ ఐ లు ,,మునిసిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డిసర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ నూతన అధ్యక్షులు కెడిఆర్ దయాకర్ రెడ్డి యాపర్ల రామ్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గోన్నారు.

## పరామర్శించిన డీసీసీ చీఫ్ చైర్మన్

**టీ మీడియా, మే 28, పెబ్బేరు :**



ఎబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాం రెడ్డి గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలు విరిగిపోయింది. శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సురవరం జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం

**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**



**టీ మీడియా, మే 28, వనపర్తి బ్యూరో** : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి మొట్టమొదటి ఎమ్మెల్యే సురవరం ప్రతాప్ రెడ్డి 130వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో నిష్ణాతులు, తెలుగు భాష పరిరక్షకుడు, సంఘ సంస్కర్త,సాహితీవేత్త, న్యాయవాది సురవరం. ప్రతాప్ రెడ్డి అని కొనియాడారుసురవరం జీవిత చరిత్ర సమాజానికి స్ఫూర్తిదాయకం కావాలని వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమములో సాహితీ వేత్తలు,బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ అంటే కేవలం కంప్యూటర్ సైన్స్ మాత్రమే కాదు!

**టీ మీడియా, మే 28 , హైదరాబాద్ బ్యూరో :**

ఇంజినీరింగ్ చదువు అంటే కంప్యూటర్ సైన్స్ మాత్రమే కాదు. కోర్సు పూర్తయ్యేలోపు క్యాంపస్ ఇంటర్వ్యూలు, సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు, తల్లిదండ్రులు కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌కు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు. వాస్తవానికి సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సులు పూర్తిచేసిన వెంటనే మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిడా లభిస్తున్నాయి. ప్రభుత్వ రంగంలోనూ విద్యార్థులు స్థిరపడుతున్నారు.

**జూన్? రెండో వారంలో సెమినార్**

కెమికల్ ఇంజినీరింగ్, మెటలర్జీతో పాటు అనుబంధంగా విండ్ ఎనర్జీ, ట్రాన్స్‌ఫార్మర్ మేనేజ్‌మెంట్, బయో ఇంజినీరింగ్ వంటి కోర్సుల్లోనూ ఉపాధి అవకాశాలు మెండుగా దక్కుతున్నాయి. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి కూకట్?పల్లిలోని జేఎన్‌టీయూలో జూన్ రెండోవారంలో నిర్వహించనున్న అవగాహన సదస్సులో తెలిపే కీలకాంశాలు ఇలా ఉన్నాయి.

**క్యాంపస్ ఇంటర్వ్యూలు రాకపోతే ఎలా?**

ప్రస్తుతం ప్రపంచమంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?తో కలవరపాటుకు గురవుతుంది. ఏఐ వచ్చిన తర్వాత కంప్యూటర్



సైన్స్ ఇంజినీరింగ్ కోర్సు పూర్తి చేసినా ఉద్యోగాలు దొరకవన్న ప్రచారం క్రమంగా పెరుగుతోంది. కంప్యూటర్ సైన్స్‌తో పాటు ఏఐ సబ్జెక్టును ఎంచుకునేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో కోర్సులపై ఎక్కువగా ఆరా తీస్తున్నారు. పిల్లల ఇంజినీరింగ్ కోర్సు పూర్తయ్యేసరికి క్యాంపస్ ఇంటర్వ్యూలు రాకపోతే ఎలా అనే ఆందోళనలో ఉన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?కు సంబంధించిన సమస్త సమాచారాన్ని, భవిష్యత్తులో ఏఐ కారణంగా వచ్చే మార్పులను ఇంజినీరింగ్ నిపుణులు ఈ సదస్సులో వివరించనున్నారు.

**అన్ని రకాల సందేహాల నివృత్తి**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 160 ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. 1.10 లక్షల మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు పొందుతున్నారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు ముందే ఎప్‌సెట్‌లో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఏ కళాశాలలో చేరాలనుకుంటున్నారని, ఇంటికి దగ్గరగా ఉంటుందని ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకునేందుకు వీలుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిపుణులు పూర్తిగా సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు.

**విద్యార్థులతో స్టార్టప్స్? పెట్టించే దిశగా**

దీంతో పాటు చదువుకుంటున్నప్పుడే పలు రకాల రీసెర్చ్?లపై ఆసక్తి ప్రదర్శించే విద్యార్థులను, విభిన్నంగా ఆలోచించే వారిని ప్రోత్సహించేందుకు జేఎన్‌టీయూ క్యాంపస్‌తో సహా పలు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యార్థులతో స్టార్టప్స్?ను ప్రారంభించేందుకు అనుగుణమైన ప్లాట్?ఫామ్స్? ఉన్నాయని తెలియజేయనున్నారు. ఏఐ టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయన్నది భ్రమ మాత్రమేనని వారికి పూర్తిగా వివరించనున్నారు.

# ఏఐ వద్దు.. ఉద్యోగులే ముద్దు


## కంపెనీల పునరాలోచన

**టీ మీడియా, మే 28 , ఢిల్లీ బ్యూరో :**

2025లో కృత్రిమ మేధస్సు(ఏఐ)పై చాలామంది అభిప్రాయం ఒక్కటే.. దీనిని అంగీకరిస్తే మీ నిర్వహణ ఖర్చులు తగ్గుతాయి. మానవ ఉద్యోగికి కంపెనీ చెల్లించాల్సిన దానికంటే ఏఐ ఖర్చు తక్కువగా ఉంటుంది. ఏఐ ఉత్పాదకతను పది రెట్లు లేదా అంతకంటే ఎక్కువ పెంచుతుంది. కానీ 2026లో ఏఐ వాస్తవికత మరోలా ఉన్నది. ఉత్పాదకత పది రెట్లు పెరుగడానికి బదులు ఏఐ ఖర్చు విపరీతంగా పెరిగింది. క్లాడ్ వంటి ఏఐ టూల్స్ ఉపయోగించడం కంటే సమర్థుడైన ఒక ఉద్యోగికి జీతం ఇవ్వడమే చౌక అని కొందరు పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు. ఏఐకి సంబంధించిన ఖర్చుల సమస్య ఎంత తీవ్రంగా మారిందంటే మైక్రోసాఫ్ట్, ఉబర్ వంటి దిగ్గజ కంపెనీలు కూడా తమ ఏఐ ఖర్చులను సమర్థించుకోవడానికి కష్టపడుతున్నాయి. గతవారం వచ్చిన కొన్ని నివేదికలు ఏఐ వల్ల వచ్చే ప్రయోజనాలు, దానికి అవుతున్న ఖర్చులకు మధ్య ఉన్న అసమతుల్యతను కంపెనీలు గమనించడం ప్రారంభించాయని పేర్కొన్నాయి. మైక్రోసాఫ్ట్ మేనేజ్‌మెంట్ వేలాది మంది ఇంజినీర్లను క్లాడ్ కోడ్ వాడడం ఆపేసి అంతర్గత ఏఐ టూల్‌ను ఉపయోగించాల్సిందిగా కోరింది. దీనికి జూన్ 30ని గడువుగా విధించారు. తమ ఉద్యోగులపై క్లాడ్ కోడ్‌ను రుద్దిన కేవలం కొన్ని నెలలకే మైక్రోసాఫ్ట్ ఎందుకు ఆంత్రోపిక్ టూల్ నుంచి తప్పుకొంటున్నదో బహిరంగంగా వ్యాఖ్యానించనప్పటికీ ఉద్యోగులు క్లాడ్ కోడ్ టోకెన్ల కోసం విపరీతంగా డబ్బు ఖర్చు చేస్తుండడమే దీనికి కారణమని నివేదికలు సూచిస్తున్నాయి.

### ఉత్పాదకత పెరుగలేదు..

ఉబర్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఈ కంపెనీ ఏఐ ఖర్చుల కోసం కొంత బడ్జెట్‌ను కేటాయించింది. ఆ తర్వాత జనవరిలో తన 5000 మంది ఇంజినీర్లకు క్లాడ్ కోడ్ యాక్సెస్‌ను అందించింది. కొన్ని వారాల క్రితం ఉబర్ సీటీవో ప్రవీణ్ నాగా మాట్లాడుతూ.. ఉబర్ తన మొత్తం వార్షిక ఏఐ బడ్జెట్‌ను కేవలం 5 నెలల్లోనే ముగించేసిందని చెప్పారు. ఈ విషయాన్ని ఉబర్ సీవోవో ఆండ్రూ మెక్‌డొనాల్డ్ ధ్రువీకరించారు. ఏఐ వినియోగం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఉత్పాదకత పెరుగలేదని హైలైట్ చేస్తూ "మనం టోకెన్ వినియోగం, దానికి అయ్యే ఖర్చులను ఉద్యోగుల సంఖ్యతో పోల్చి మాట్లాడడం ప్రారంభించాల్సి ఉంటుంది. మీరు మీ వినియోగదారులకు ఎంత ఉపయోగకరమైన ఫీచర్లను అందిస్తున్నారనే దానికి, ఈ ఖర్చుకు నేరుగా సంబంధం చూపించలేకపోతే, ఈ వ్యయాన్ని సమర్థించడం కష్టమవుతుంది" అని అన్నారు. ప్రస్తుతం సొంత ఏఐ స్టార్టప్ నడుపుతున్న ఇన్ఫోసిస్ మాజీ అధినేత విశాల్ సిక్కా దీనిపై 'ఎక్స్'లో స్పందించారు. "టోకెన్ ఖర్చులు నిజమైన సమస్యగా మారుతున్నాయి. భవిష్యత్తులో ఏఐ వినియోగంపై మరింత నిఘా ఉంటుంది" అని ఆయన అన్నారు.




### ప్రయోగాలు ముగిశాయి..

ఏఐ స్టార్టప్ 'ఫెక్సో జెన్ ఏఐ' వ్యవస్థాపకుడు, సీఈవో కౌస్తుబ్ కశ్యప్ మాట్లాడుతూ.. "మైక్రోసాఫ్ట్, ఉబర్ బడ్జెట్ పరిమితులు దాటిపోవడం ఒక మార్పునకు సంకేతం. ఏఐ ప్రయోగాలు ముగిశాయి. వాస్తవికత మొదలైంది. హనీమూన్ పీరియడ్ అయిపోయింది. ఇప్పుడు పెట్టుబడిపై రాబడిని కూడా మూల్యాంకనంలో భాగం చేయాలి" అని అన్నారు. ఏఐ వాడుతున్నవారు ఎక్కువగా వినే పదం టోకెన్. ఏఐ టూల్స్ ఇన్‌పుట్, అవుట్‌పుట్‌లను కొలిచే యూనిట్‌నే టోకెన్లు అంటారు. ఇది విద్యుత్ యూనిట్‌లాంటిది. దీనిని మీటర్ చేయవచ్చు. 2026లో గూగుల్, ఆంత్రోపిక్, ఓపెన్ ఏఐలపై ఏఐకి సంబంధించిన ఆదాయాన్ని చూపించాలనే ఒత్తిడి పెరుగుతుండడంతో, అవి తమ క్లయింట్ల కోసం టోకెన్ ఆధారిత ధరల విధానానికి మారుతున్నాయి. ఇంతకుముందు ధరల విధానంలో ఏఐ కంపెనీలు సబ్సిడీ ఇచ్చేవి. నెలకు కేవలం 200 డాలర్లు చెల్లించే వినియోగదారుడి కోసం క్లాడ్, చాట్ జీపీటీలను రన్ చేయడానికి దాదాపు 1500 నుంచి 5000 డాలర్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. క్లాడ్ నుంచి జెమిని వరకు అందరూ స్థిరమైన నెలవారీ లేదా వార్షిక రుసుముకు బదులుగా టోకెన్ ఆధారిత ధరలకు మారుతున్నారు. పైలట్ ప్రాజెక్ట్ సమయంలో టోకెన్ ఆధారిత ధరలు పని చేయవచ్చు. కానీ వేలాది మంది ఉద్యోగులు ప్రతిరోజూ ఏఐ టూల్స్‌ను ఉపయోగించడం ప్రారంభించినప్పుడు దీనిని కొనసాగించడం చాలా కష్టం అని కశ్యప్ అంటున్నారు. ఏఐతో ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీగా అవతరించిన ఎన్విడియా కూడా ఈ విషయంలో స్పష్టంగా ఉన్నది. ఎన్విడియా ఐప్లైడ్ డీప్ లెర్నింగ్ వైస్ ప్రెసిడెంట్ బ్రయాన్ ఇటీవల మాట్లాడుతూ' 'ఏఐ ఖర్చు, ఉద్యోగుల ఖర్చు కంటే చాలా ఎక్కువగా ఉంది" అని పేర్కొన్నారు. ఆయన ప్రకారం.. క్లాడ్ కోడ్ టోకెన్లపై ఆధారపడడం కంటే ఉద్యోగిని నియమించుకోవడం చౌక కావచ్చు.

### కంపెనీలు వ్యూహాలు మార్చుకోవాలి

పెరుగుతున్న ఖర్చుల వల్ల ఏఐ హైప్, బూమ్ ముగిసిపోతుందని పరిశ్రమ నిపుణులు అనడం లేదు. అలాంటి పరిస్థితికి చాలా దూరంగా ఉన్నాం. కానీ ఇది కంపెనీలలో ఏఐ వ్యూహాల పునఃసమీక్షకు దారి తీసే అవకారం ఉన్నది. ఇంగ్రామ్ మైక్రో క్లౌడ్ సొల్యూషన్స్ హెడ్ సునీల్ గోలాని మాట్లాడుతూ.. ఏఐని స్వల్పకాలిక ఖర్చు తగ్గింపు సాధనంగా కాకుండా వ్యూహాత్మక పెట్టుబడిగా చూడాలని అన్నారు. ఏఐకి ఎంత ఖర్చు అవుతుంది అనేది కాదు, అది ఏ వ్యాపార విలువను తెచ్చి పెడుతుందనేది ముఖ్యమని చెప్పారు. ఖర్చులు పెరుగడం వల్ల కంపెనీలు ఇష్టం వచ్చినట్టు ఏఐని వినియోగించడంపై పునరాలోచించుకోవాలని జైస్ ఇండియా సీఎఫ్‌వో ధవల్ రాడియా సూచించారు. డెలాయిట్ ఇండియా పార్ట్నర్ విజయ్ గోపాలకృష్ణన్ మాట్లా డుతూ కంపెనీలు అన్నింటికీ ఒకే పద్ధతిని ఉపయోగించకుండా ఏఐ కోసం సరైన వ్యాపార వినియోగ కేసులను ఎంచుకోవడంపై దృష్టి పెట్టాలని చెప్పారు.

## ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర

### మాజీ ఎంపీ నామ

**టీ మీడియా, మే 28,ఖమ్మం:** ఎన్టీఆర్ జననమే ఒక చరిత్ర అని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా గురువారం నాడు ఖమ్మం నగరం లోని లకారం ట్యాంక్ బండ్ నందు ఉన్న 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నివాళ్లు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయ రంగాల్లో చరిత్ర సృష్టించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ వ్యక్తిత్వం, సినీ మరియు రాజకీయ రంగాల్లో ఆయన సాధించిన ఘనతలు భావితరాలకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నామ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బచ్చు విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ తో పాటు పలు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

